# BASIC BIBLE COURSE

**by Ira Y. Rice Jr**

# సమస్తమును కలిగిన విధానము

## How all things Began

**2వ పాఠము**

**పరిచయము:భూమి, ఆకాశము, వివిధప్రాణులు, చివరకు మానవుడు కూడ ఎట్లు కల్గెనోయని ప్రతియుగములోను మానవులు ఆలోచిస్తునేయున్నారు. ఆ విషయాన్ని గూర్చి వారనేక సిద్ధాంతములను ప్రవేశపెట్టారు. వాటిలో పరిణామ సిద్ధాంతమొకటి. సమస్తము ఎట్లు కలిగెనోయను అంశమును బైబిలు ఒక సిద్ధాంతముగా బోధించటలేదు. సరిగదా అవన్నీ ఎట్లు కలిగెనో వాటి వాస్తవములను ఈ క్రింది విధముగా తెలియపర్చుచున్నది.**

I. **"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను". ఆదికాండము 1:1**

A. భూమి నిరాకారముగాను, శూన్యముగాను ఉండెను (2వ).

B. చీకటి అగాధ జలములపై కమ్మియుండెను

C. దేవుడు ఆత్మ జలములపైన కమ్మియుండెను.

D. దేవుడు వెలుగు కమ్మని పలికెను (3వ).

1. వెంటనే వెలుగు కలిగెను
2. వెలుగు మంచి దైనట్లు దేవుడు చూచెను.

E. దేవుడు వెలుగును చీకటిని వేరుపరచెను (4వ)

F. దేవుడు వెలుగునకు పగలని పేరు పెట్టెను (5వ)

G. దేవుడు చీకటికి రాత్రియని పేరు పెట్టెను.

II. **దేవుడు జలముల మధ్యనొక విశాలము కలిగి ఆజలములను ఈ జలములను వేరుపరచును గాకని పలికెను (6వ).**



A. దేవుని ఆకాశవిశాలము చేసెను

B ఆ కాశవిశాలము పై జలము

C. ఆ విశాలమునకు దేవుడు ఆకాశమని పేరు పెట్టెను (8వ)

D. అస్తమయమును ఉదయమును కలుగగా రెండవ దినమాయెను.

III. **దేవుడు ఆకాశము క్రిందనున్న జలములొకచోటనే కూర్చబడి ఆరిననేల కనబడునుగాకని పలుకగా ఆప్రకారమాయెను (9వ).**

**గమనిక :** దేవుని వాక్యము ఎంత శక్తివంతమైనదో గమనించుము సృష్టిలో ప్రతి సంగతిని కలుగుగాకని దేవుడు పలుకగా అది అట్లాయెను !

A. దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టెను (10వ).

B. జలరాశికి ఆయన సముద్రములని పేరుపెట్టెను

C. అది మంచిదైనట్లు దేవుడు చూచెను.

D. దేవుడు భూమి ఈక్రింది వాటిని మొలిపించును గాక అని పలికెను (11వ)

1. గడ్డి
2. విత్తనములిచ్చు చెట్లు
3. ఫలమిచ్చు వృక్షములు.

A. తమతమ జాతి ప్రకారము విత్తనములు గల వృక్షములు

B. తమతమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫల వృక్షములు భూమి ఆయా సంగతులను మొలిపించెను.

E. అది మంచిదైనట్లు దేవుడు చూచెను (12వ)

F. అస్తమయమును ఉదయమును కలుగగా మూడవ దినమాయెను.

IV. దేవుడు పగటిని రాత్రిని వేరుపరచునట్లు ఆకాశ విశాలమందు జ్యోతులు కలుగునుగాకనియు, అవి సూచనలను, కాలములను దినసంవత్సరములను సూచించుటకైయుండుగకనియు పలికెను. ఆప్రకారమాయెను (14-15వ).

A. దేవుడు రెండు గొప్ప జ్యోతులను చేసెను

1. పగటిని ఏలుటకు పెద్దజ్యోతిని రాత్రిని ఏలుటకు చిన్నజ్యోతిని చేసెను (16వ)

B. ఆయన నక్షత్రములను చేసెను

1. భూమిమీద వెలుగిచ్చుటకు

2. పగటిని రాత్రిని ఏలుటకు

3. అది మంచిదని దేవుడు చూచెను

C. అది మంచిదైనట్టు దేవుడు చూచెను

D. అస్తమయమును ఉదయమును కలుగగా నాల్గవ దినమాయెను

**V. దేవుడు జీవము కలిగించలించు వాటిని జలములు సమృద్ధిగా పుట్టించును గాకనియు పక్షులు భూమిపైని ఆకాశ విశాలములో ఎగురును గాకనియు పలికెను (20వ)**

A. దేవుడు మహామత్స్యములను. జలములో జీవము కలిగి చలించు వాటన్నిటిని సృజించెను (21వ).

B. జలములు సమృద్ధిగా వాటిని పుట్టించెను.

C. దేవుడు రెక్కలు గల ప్రతి పక్షిని సృజించెను

D. అది మంచిదని దేవుడు చూచెను

E. దేవుడు మీరు ఫలించి, అభివృద్ధి పొంది సముద్రజలములో నిండియుండుడనియు, పక్షులు భూమి మీద విస్తరించును గాకనియు వాటిని ఆశీర్వదించెను.

F. అస్తమయమును ఉదయమును కలుగగా ఐదవ దినమాయెను

VI. దేవుడు వాటి జాతి ప్రకారము జీవముగల వాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను, అడవి జంతువులను భూమి పుట్టించుగాకనియు పలికెను; ఆప్రకారమాయెను (21వ).

A. 1) పశువులను వాటివాటి జాతి ప్రకారము చేసెను (25వ)

2) అడవి జంతువులను వాటివాటి జాతి ప్రకారము ఆయన చేసెను

3) ఆయా జాతుల ప్రకారము నేలను ప్రాకు ప్రతి పురుగును చేసెను

B. అది మంచిదైనట్టు దేవుడు చూచెను.

C. దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము



వారు సముద్రపు చేపలను ఆకాశపక్షులను పశువులను సమస్తభూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువులను ఏలుదురుగాకయని పలికెను (26వ).

1. దేవుడు మానవుని తన స్వరూపమందు సృజించెను

A. దేవుని స్వరూపమందు వాని సృజించెను

B. స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను

2. దేవుడు వారిని ఆశీర్వదించి ఇట్లనెను : (28వ).

1) మీరు ఫలించి అభివృద్ధి పొందుడి

2) భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి

3) సముద్రపు చేపలను, ఆకాశపక్షులను, భూమిమీద ప్రాకుప్రతి జీవిని ఏలుడి

3. దేవుడ ఇదిగో భూమి మీద నున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును విత్తనములిచ్చు వృక్షఫలముగల ప్రతి వృక్షమును మీకిచ్చియున్నాను; అవి మీకాహారమగును. భూమి మీద నుండు జంతువులన్నిటికిని ఆకాశపక్షులన్నిటికిని భూమి మీద ప్రాకు సమస్త జీవులకును పచ్చని చెట్లన్నియు ఆహారమగునని పలికెను. ఆ ప్రకారమాయెను (29,30వ).

1. దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాల మంచిదిగనుండెను (31వ)

2. ఆస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినమాయెను (31వ)

VII. ఆకాశమును భూమియు, వాటిలోనున్న సమస్త సమూహమును అట్లు సంపూర్తిచేయబడెను (ఆది.కా. 2:1).

A. దేవుడు తాను చేసిన పనియేడవ దినములోగా సంపూర్తి చేసెను (ఆది.కా. 2:2).

B. యేడవ దినమందు దేవుడు విశ్రమించెను.

C. దేవుడు ఆయేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధ పరచెను. ఏలయనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు సృజించినట్టియు తన పని అంతటి నుండి విశ్రమించెను (2:3).

❖❖❖❖❖

**BASIC BIBLE COURSE**

**by Ira Y. Rice Jr**

# సమస్తమును కలిగిన విధానము

How all things Began

## ౨వ పాఠము ప్రశ్నాపత్రము

పేరు : .................................. రిఫరెన్సు నెంబరు .........................

అడ్రసు : .................................. మార్కులు : ...............................

.................................. Pin : ....................................

1. సమస్తమును ఎట్లు కలిగెనో చెప్పుటకు మానవులు సిద్ధాంతములను ప్రవేశపెట్టిరా?

2. వాటిని గూర్చి బైబిలు సిద్ధాంతరీత్యా బోధించుచున్నదా ?

3. ఆదికాండము 1:1ను బట్టి దేవుడు భూమ్యాకాశములనెట్లు కలుగజేసెను?

4. దేవుడు భూమిని చేసినపుడు దాని పరిస్థితి ఎట్లుండెను ?

5. ఆదిలో చీకటి నుండి వెలుగు ఎట్లు కలిగెను ?

6. దేవుడు మొదటి దినమందు ఏమేమి చేసెను ?

7. రెండవ దినమందు దేవుడు ఏమేమి సృజించెను ?



8. దేవుడు వీటన్నిటిని సృజించుటలో ఏ శక్తినుపయోగించెను ?

9. దేవుడు మూడవ దినమందు ఏమేమి చెసెను ?

10. ఆరిన నేలను దేవుడు ఏమని పిలిచెను

11. జలరాశికి ఆయన ఏమని పేరు పెట్టెను ?

12. దేవుడు నాలుగవ దినమందు ఏమేమి చేసెను ?

13. దేవుడు సూర్యుని, చంద్రుని, నక్షత్రములను ఎందుకుచేసెను ? (ఆది.కా 1:14,15).

14. అయిదవ దినమందు దేవుడు ఏమేమి సృజించెను ?

15. జలచరములు ఆకాశపక్షులను దేవుడు దీవించి యేమి చెప్పెను ?

16. ఆరవ దినమందు దేవుడు సృజించిన వాటిని వ్రాయుము ?

17. మానవుడు ఏ దినమందు సృజించెను ?

18. మానవుడు ఎవరి స్వరూపమున సృజించెను ?

19. పూరింపుము : దేవుడు మన ............... మందు మన ................ చొప్పున నరులను చేయుదుము" అనెను.

20. దేవుడు ఏడవ దినమందు ఏమేమి చేసెనో వ్రాయుము